క్లుప్తంగా

వెండి తాపడం తయారీకి రూ.10 వేలు విరాళం

పెనుగంచిప్రోలు: శ్రీతిరుపతమ్మ వారి ఆలయంలోని అంకమ్మ వారి ఉపాలయం గోపురం వెండి తాపడం తయారీకి మంగళవారం ప్రకాశం జిల్లా వేటపాలెం గ్రామానికి చెందిన బింజి శ్రీనివాసరావు, ఉమాదేవి దంపతులు రూ.10 వేలు విరాళాన్ని ఆలయ ఇన్‌స్పెక్టర్ జంగం ప్రసాదరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు.

తల్లి పాల వంటిది మాతృభాష

కంచికచర్ల: తల్లిపాల వంటిది మాతృభాష అని, దానిని ప్రతి ఒక్కరూ సంరక్షించుకోవాలని కంచికచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం ఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మండలంలోని పరిటాల, గండేపల్లి, గొట్టుముక్కల, గనిఆత్కూరు, పెండ్యాల, మోగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు వ్యాకరణాంశాలపై చార్టులు తయారు చేశారు.

బీసీ నేతల హర్షం



జగ్గయ్యపేట అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలకు అధిక సీట్లు కేటాయించినందుకు పట్టణంలోని బీసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మంగళవారం వైఎస్సార్ సీపీ నేత తన్నీరు నాగేంద్ర ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ నాయకులు శివరాత్రి పృథ్వీ, వేముల మల్లేశ్వరరావు, విజయ్ కుమార్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, గుంజ హుస్సేన్, సత్యం పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో చరిత్ర

పెనుగంచిప్రోలు: ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్త చరిత్ర సృష్టించారని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను తెలిపారు. గ్రామంలో మంగళవారం వడ్డెర సంఘ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వడ్డెర సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు శివరాత్రి కోటేశ్వరరావు, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, వడ్డెర సంఘ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థికసాయం

పోలంపల్లి(వత్సవాయి): హైదరాబాద్‌కు చెందిన ఉల్లాస ట్రస్టు ఆధ్వర్యంలో జెడ్పీ పాఠశాలలోని 9,10 తరగతుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పది మంది విద్యార్థులకు మంగళవారం ఆర్థికసాయాన్ని అందించారు. కూరపాటి రామరాజు జ్ఞాపకార్థం వారి కుమారులు కృష్ణంరాజు, అంజంరాజు పది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.1000 చొప్పున అందించినట్టు హెచ్‌ఎం కె.హేమమాధురి తెలిపారు. సర్పంచ్ లాజర్, ఎస్ఎంసీ చైర్మన్ వెంకట్రావ్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

వెల్లంకి(వీరులపాడు): ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య అన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆమె పరిశీలించారు.

గర్భిణులకు శ్రీరామ రక్ష ఎంసీపీ కార్డు

మాతృత్వం మహిళకు వరం. సృష్టికి ప్రతిసృష్టి చేయగల అవకాశం ఒక్క మహిళకు మాత్రమే సొంతం. అయితే ప్రసవం అనేది స్త్రీకి మరో జన్మ లాంటిది. ఒక్కొక్కసారి చావు అంచుల వరకు వెళ్లి తిరిగొస్తుంది. రాష్ట్రంలో మాత, శిశు మరణాలను నిరోధించడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. మాతా శిశు సంరక్షణ కార్డు ప్రవేశపెట్టి గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవం వరకు అడుగడుగునా వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్యం అందించి, సుఖ ప్రసవం అయ్యేలా చూస్తోంది.

- ఆన్‌లైన్‌లో అన్ని వివరాలు నమోదు
- అడుగడుగునా ఆరోగ్య పర్యవేక్షణ
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సుఖ ప్రసవం

కంచికచర్ల: మహిళలు గర్భం దాల్చిన దగ్గర నుంచి ప్రసవం వరకు ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ చర్యలు తీసుకుంటున్నా మాతా శిశు మరణాలు ఆగటం లేదు. పోషకాహారలోపం, సకాలంలో వైద్యపరీక్షలు చేయించుకోకపోవటం, ప్రసవం కష్టం కావటంతో మరోచోట వైద్యం చేయించుకోవటం, చివరి క్షణంలో పరిస్థితి విషమించటం జరుగుతోంది. ఈ నేపథ్యంలో గర్భిణుల ఆరోగ్యానికి సంబంధించి తొలి నుంచి పూర్తి సమాచారం ఒకేచోట అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం మాతా శిశు సంరక్షణ(ఎంసీపీ)కార్డులు ప్రవేశపెట్టింది. గతంలో ఉండే వివరాలతో పాటు అదనపు సమాచారాన్ని ఇందులో పొందుపర్చారు. గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డకు ఐదేళ్ల వయస్సు వచ్చేవరకు ఈ కార్డు ఎంతగానో ఉపయోగపడుతుంది. తల్లికి, బిడ్డకి ఈ కార్డులో ప్రత్యేకంగా ఐ.డి నంబర్లు ఇస్తున్నారు.

గర్భిణుల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

గర్భిణులు క్రమం తప్పకుండా వైద్యసేవలు పొందటంతో పాటు వైద్య పరీక్షలు, మూత్ర పరీక్షలు, రక్త పరీక్షలు చేయించుకోవాల్సిన సమయాలను ఈ కార్డులో పొందుపర్చారు. తల్లి, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంపై దృష్టిసారించటమే ఈ ఎంసీపీ కార్డు లక్ష్యం. కార్డులో ఇచ్చిన సమాచారం ఆధారంగా వైద్య సేవలు పొందటం ద్వారా గర్భిణీ బిడ్డను ప్రసవించే నాటికి పూర్తి ఆరోగ్యంగా ఉండేలా చర్యలు చేపడుతున్నారు.



పేరకలపాడులో గర్భిణికి వైద్యపరీక్షలు చేస్తున్న పెండ్యాల పీహెచ్‌సీ డాక్టర్ జెస్సీ లివింగ్ ఫెయిత్

జననీ శిశు సురక్ష ప్రయోజనాలు

జననీ శిశు సురక్ష కార్యక్రమంలో భాగంగా ఉచితంగా, నగదు రహిత కాన్పు చేస్తారు. అవసరమైతే ఆపరేషన్ కూడా ఉచితంగా చేసి, మందులు కూడా ఇస్తారు. సాధారణ ప్రసవం అయిన మూడు రోజులు, ఆపరేషన్ అయిన వారం రోజుల పాటు ఆసుపత్రిలో ఉచితంగా భోజన సదుపాయం ఉంటుంది. ఇంటి నుంచి ఆసుపత్రికి వెళ్లి మెరుగైన వైద్య సేవల కోసం రెఫరల్ ఆసుపత్రికి, ఇంటికి వచ్చేంతవరకు ఉచిత ప్రయాణం. శిశువు పుట్టినప్పటి నుంచి ఏడాది పాటు ఉచిత మందులు, ఉచిత చికిత్స, నిర్ధారణ పరీక్షలు, ఉచిత రక్త సరఫరా జరుగుతుంది.

అన్ని సేవలకు ఒకే కార్డు

తొలి కాన్పులో సాధారణంగా తలెత్తే సమస్యల వివరాలు, బిడ్డకు ముర్రుపాలు, తల్లిపాలు ఇవ్వటంపై కలిగే ప్రయోజనాలపై అవగాహన కలిగించే అంశాలను దీనిలో ముద్రించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహార వివరాలు, పిల్లల, శారీరక, మానసిక ఎదుగుదలకు సంబంధించిన అంశాలు, ఐరన్, ఫోలిక్ ఆమ్లం ప్రాధాన్యాన్ని కార్డులో పొందుపర్చారు. బిడ్డ పుట్టిన సమయం కార్డులో నమోదు చేస్తే వెంటనే జనన ధ్రువీకరణ పత్రం వైద్యశాలలో అందిస్తారు.

నియోజకవర్గంలో 317 అంగన్‌వాడీ కేంద్రాలు

నందిగామ నియోజకవర్గంలో కంచికచర్ల, నందిగామ, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో 317 అంగనవాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో 1,584 మంది గర్భిణులు, 1,912 మంది బాలింతలు ఉన్నారని ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మీ భార్గవి తెలిపారు.



మాతా శిశు సంరక్షణ (ఎంసీపీ)కార్డు

కార్డు ఉంటే ఎక్కడైనా వైద్యసేవలు

గర్భిణులు తొలిసారి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్ష చేయించుకున్న సమయంలో ఎంసీపీ కార్డులో వివరాలను నమోదు చేసి అందజేస్తారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా ఆరు నెలల పాటు పరీక్షలు చేయించుకుంటే గర్భిణీ రక్తహీనతతో ఉందా... హైరిస్క్ సమస్యలు ఏమైనా ఉన్నాయా...అనే వివరాలు కార్డులో నమోదుచేస్తారు. ఆ కార్డు ఉంటే ఎక్కడైనా సులువుగా కాన్పు చేయించుకునే అవకాశం ఉంటుంది.

– డాక్టర్ జెస్సీ లివింగ్ ఫెయిత్, పీహెచ్‌సీ వైద్యురాలు, పెండ్యాల



విజయవాడ ఎ.కన్వెన్షన్ హాలులో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వీడ్కోలు కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలసి మొక్కను అందజేస్తున్న ఎమ్మెల్సీ మొండితోక అరుణకుమార్

-సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

లారీ యజమానుల ఆందోళన

ట్రాఫిక్ పోలీసుల అత్యుత్సాహమే కారణం

నందిగామ: పట్టణంలో ట్రాఫిక్ పోలీసుల అత్యుత్సాహం లారీ యజమానుల ఆందోళనకు దారితీసింది. ఈ ఘటనకు సంబంధించి సేకరించిన సమాచారం ప్రకారం పట్టణానికి చెందిన రెండు లారీలు మంగళవారం రాత్రి సమయంలో సుబాబుల్ కర్ర లోడుతో పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతం నుంచి మధిర వైపు వెళుతున్నాయి. ఆ సమయంలో పాత బస్టాండ్ ప్రాంతంలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ పోలీసులు వెళుతున్న వాహనాలను ఫొటోలు తీసి చలానాలు జారీ చేశారు. దీంతో పట్టణానికి చెందిన పలువురు లారీ యజమానులు పాత బస్టాండ్‌లోని జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. ఈ కారణంగా కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. చివరకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సువర్ణ రాజు సర్దిచెప్పడంతో లారీ యజమానులు ఆందోళన విరమించారు.

ముక్తేశ్వరునికి పవళింపు సేవ

ముక్త్యాల(జగ్గయ్యపేట): గ్రామంలో ఉన్న భవానీ ముక్తేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాలలో భాగంగా ఏడవ రోజు మంగళవారం రాత్రి స్వామి వారి పవళింపు సేవను అర్చకులు ఘనంగా నిర్వహించారు. అర్చకులు వారణాసి సాంబశివరావు, తూమాటి లక్ష్మీ నరసింహాచార్యులు, మద్దిరాల ప్రేమ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ఈవో నాగరాజు, కేసీపీ ప్రతినిధి రాంప్రసాద్, పాల్గొన్నారు.

మంచి చేస్తున్నాం...ధైర్యంగా వస్తున్నాం

ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు

పరిటాల(కంచికచర్ల): ఓ పక్క అర్హులందరికీ కుల, మత, పార్టీల కతీతంగా సంక్షేమం అందిస్తూనే మరో పక్క అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు మంచి చేస్తున్నాం కాబట్టే ధైర్యంగా మీ ముందుకు వస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. మండలంలోని పరిటాల గ్రామ సచివాలయం 1 పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి, ప్రజలను ఆప్యాయంగా పలుకరించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, గ్రామ సచివాలయాల గృహసారథుల మండల కన్వీనర్ చింతా రవీంద్రనాథ్, ఎంపీటీసీ సభ్యులు కర్ల రాధిక, మండల సమాఖ్య అధ్యక్షురాలు కంచర్ల పద్మావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు మార్త శ్రీనివాసరావు, జాన్‌బాబు, యద్దనపూడి విజయారావు, కర్ల రామకృష్ణ, జమలయ్య, ఏసుబాబు, పరిమి కిషోర్, ఆవల విజయ్, వేముల నాగరాజు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



పరిటాలలో రోగికి సంబంధించిన ఎక్స్‌రేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు

మా నమ్మకం నువ్వే జగనన్నా!

ప్రభుత్వవిప్ ఉదయభాను

పెనుగంచిప్రోలు: మన భవిష్యత్తు బాగుండాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. స్థానిక తంబరేణి గార్డెన్స్, జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తరువాత మార్చి 18 నుంచి 24వ తేదీ వరకు 'జగనన్నే మన భవిష్యత్తు' పేరుతో ప్రతి ఇంటికీ వెళ్లాలన్నారు. ప్రతి కుటుంబంతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారికి వివరించాలన్నారు. 'మా నమ్మకం నువ్వే జగన్' పేరుతో ముద్రించిన కరపత్రాలను వారికి ఇవ్వటంతో పాటు, గత టీడీపీ ప్రభుత్వం చేసిన మోసాలు, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మేలును వారికి వివరించాలన్నారు. కరపత్రాలు పంపిణీ చేసి, చదువు రాని వారికి చదివి వినిపించాలన్నారు. ఒక్కో గృహసారథి రోజుకు పది ఇళ్ల చొప్పున ఏడు రోజుల్లో 70 ఇళ్లు పూర్తి చేయాలన్నారు. వారి అనుమతితో ఆ ఇంటికి స్టిక్కర్ అంటించాలని వివరించారు. ప్రభుత్వం ఎంత మంచి పని చేస్తున్నా ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నాయన్నారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాద్, సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, సచివాలయాల మండల కన్వీనర్ కన్నెమాల శామ్యూల్, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వేల్పుల రవికుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, మండల వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు పాల్గొన్నారు.



గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల సమావేశంలో మాట్లాడుతున్న విప్ ఉదయభాను

జగనన్న కాలనీలకు అన్ని సౌకర్యాలు

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

కంచికచర్ల: వైఎస్సార్ జగనన్న కాలనీ లేఅవుట్‌లో అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. కంచికచర్ల కాలనీ లే అవుట్‌కు వెళ్లేందుకు రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్న కాలనీ లే అవుట్‌లో అన్ని వసతులు కల్పిస్తున్నామని, లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలన్నారు. రానున్న ఉగాది నాటికి 90 శాతం ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలని సూచించారు. మండల పరిషత్ నిధులు రూ.12 లక్షలతో ముందుగా గ్రావెల్ రోడ్డు నిర్మాణం పూర్తిచేస్తామని ఆ తర్వాత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు తగిన నిధులు ప్రభుత్వం నుంచి తీసుకువస్తామని తెలిపారు. ఇప్పటికే కాలనీ లే అవుట్‌లలో ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. ప్రతి ఇంటికీ ఉచితంగా మీటర్ ఇచ్చి విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, సర్పంచి వేల్పుల సునీత, ఉపసర్పంచి వేమా సురేష్‌బాబు, ఎంపీటీసీ సభ్యులు నన్నపనేని నరసింహారావు, మాడుగుల మధుబాబు, బండారుపల్లి నాగపుష్పలీల, వేమా రోజా రమణి, గుగులోతు ఇందిర, ఎంపీడీఓ బాలశంకరరావు, పీఆర్ ఏఈ టీవీ రవి కుమార్, హౌసింగ్ ఏఈ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి కనగాల రవికుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

ధర్మవరప్పాడుతండ(జగ్గయ్యపేట): అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ పతాకంతో బెలూన్‌లను ఏర్పాటు చేసి మాతృభాషా దినోత్సవ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లాహోరు హనుమంతు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

వీరులపాడు: విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ ఆశయ నాయక్ హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్వోలు ఆయా గ్రామాలలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. అవకతవకలకు పాల్పడినా, అలసత్వం వహించినా సహించేది లేదని స్పష్టం చేశారు.

అనాథ వృద్ధురాలికి అంత్యక్రియలు

సుబ్బాయిగూడెం(పెనుగంచిప్రోలు): అనాథ వృద్ధురాలికి పంచాయతీ, రెవెన్యూ అధికారుల సమక్షంలో దహన సంస్కారాలు నిర్వహించిన సంఘటన మండలంలోని సుబ్బాయిగూడెం గ్రామంలో మంగళవారం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం సుమారు 70 ఏళ్ల వృద్ధురాలు నాలుగేళ్లుగా గ్రామంలో ఉంటూ, గ్రామస్తులు, విద్యార్థులు బిస్కెట్లు, మరేదైనా ఇస్తే తినేది. సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కె.లక్ష్మీకల్యాణి, పంచాయతీ కార్యదర్శి ఏడుకొండలు, వీఆర్ఓ మీరా, సచివాలయ సిబ్బంది చొరవ తీసుకుని ఆమె మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహింపజేశారు. కళాశాల విద్యార్థులు కూడా వృద్ధురాలి మృతదేహాన్ని సందర్శించి కన్నీటిపర్యంతం అయ్యారు.

టీటీడీ కల్యాణ మండపానికి రామ్‌కో సిమెంట్స్ భారీ వితరణ

రూ.37 లక్షల చెక్కు ప్రభుత్వ విప్ ఉదయభానుకు అందజేత

జగ్గయ్యపేట అర్బన్: స్థానిక చిల్లకల్లు రోడ్‌లో వైఎస్ సర్కిల్ వద్ద టీటీడీ కల్యాణ మండపం నిర్మాణానికి గాను పబ్లిక్ కాంట్రిబ్యూషన్ నిమిత్తం రూ.37 లక్షల మొత్తాన్ని రామ్‌కో సిమెంట్స్ భరిస్తోంది. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును మంగళవారం ఎమ్మెల్యే ఉదయభానుకు రామ్‌కో సిమెంట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్(వర్క్స్) మూర్తిరావు, సీనియర్ డీజీఎం(హెచ్ఆర్) రామకృష్ణ సాయి, డీజీఎం(అకౌంట్స్) వెంకటేశ్వరరావు, డీజీఎం(సీఎస్సార్)సీతారామ రాజు అందజేశారు. ఎమ్మెల్యే ఉదయభాను ఆ చెక్కును టీటీడీ డీఈఈ ఎం.నాగభూషణం, ఏఈ జగన్‌మోహనరావులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గ్రౌండ్ ఫ్లోర్‌లో డైనింగ్ హాల్, కిచెన్, టాయిలెట్స్ తదితర ఆరు గదులు, పై అంతస్తులో 500 మందికి సరిపోయే విధంగా కల్యాణమండపం, 2 గదులు నిర్మించనున్నట్లు తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన అనంతరం 8, 9 నెలల్లో నిర్మాణం పూర్తవుతుందన్నారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రామ్‌కో సిమెంట్స్ యాజమాన్యానికి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నీసా ఫిరోజ్, యువనేత సామినేని వెంకట కృష్ణ ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్ ముత్యాల వెంకటాచలం, ఏఎంసీ చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, వైస్ చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, వైఎస్సార్ సీపీ పట్టణ, మండల అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, చిలుకూరి శ్రీనివాస్, తిరుమలగిరి దేవస్థానం చైర్మన్ పి.సుబ్రహ్మణ్యం, విజయవాడ దుర్గ గుడి ట్రస్ట్ బోర్డు సభ్యులు నంబూరి రవి, కృష్ణవేణి భాస్కర్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తాడేపల్లి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రూ.37 లక్షల చెక్కును విప్ ఉదయభానుకు అందజేస్తున్న రామ్‌కో సిమెంట్స్ యాజమాన్య ప్రతినిధులు

సాంకేతికతతో భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి

జగ్గయ్యపేట అర్బన్: విద్యార్థులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకుని భావిభారత పౌరులుగా ఎదగాలని కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. స్థానిక శ్రీమతి గెంటేల శకుంతలమ్మ(ఎస్‌జీఎస్) కళాశాల 55 వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఫ్రీ మెడిసిన్ సీటు సాధించిన నక్కా కుమార్‌బాబు, చదువులో ప్రతిభ కనపరచిన యమున, విజయ, గోపీకృష్ణ, పవర్ లిఫ్టింగ్ చాంపియన్ తిరుపతమ్మకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున విమలాభాను ఫౌండేషన్ తరపున అందజేశారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జానీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అల్ట్రాటెక్ సిమెంట్స్ చైర్మన్ కె.శ్రీధర్ కృష్ణమూర్తి ,కళాశాల కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కంచికచర్ల: స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో మంగళవారం విజయవాడ మాక్సివిజన్ ఐ సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు సంఘ అధ్యక్షుడు సానె రామ్మోహన్‌రావు తెలిపారు. మొత్తం 36 మందికి కంటి, శుక్లాల పరీక్షలు చేశారు. అనంతరం 9 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ముండ్లపాటి పోతరాజు, పెద్దిసీడి కోటేశ్వరరావు, చలసాని నాగేశ్వరరావు, స్వర్ణలత, బీవీ సర్వేశ్వరరావు, బీవీ కృష్ణమూర్తి, జానిమియా పాల్గొన్నారు.